# ప్రశ్నల్లో తిరకాసు

**కాన్సెప్టుతో పాటు వేగం, జ్ఞాపకశక్తి, న్యూమరికల్ ఎబిలిటీలకు ప్రాధాన్యం ఇవ్వాలి.**

**మారిన పద్ధతి ప్రకారం గణితంలో గణన (న్యూమ రికల్ కాల్‌క్యులేషన్) కు కూడా ప్రాముఖ్యం ఉంది.**



ఐఐటీ ప్రవేశపరీక్షలో అన్ని సబ్జెక్టులకూ సమాన ప్రాధాన్యం ఉన్నప్పటికీ మెరుగైన ర్యాంకు కోసం స్కోరింగ్ సబ్జెక్టయిన గణితానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలి.

- గణితంలో ఎక్కువగా short, twisted, tricky ప్రశ్నలు .ఉంటాయి. ప్రశ్నల్లో చిన్న తిరకాసు ఉంటుంది. ఓపికతో ప్రశ్న చదివి అర్థం చేసుకుంటే సులువుగా సమాధానం రాయవచ్చు. తొందరపడితే తప్పు దొర్లుతుంది.

గణిత శాస్త్రం

- మిగతా సబ్జెక్టుల్లో తెలియక తప్పులు జరుగుతాయి. గణితంలో మాత్రం పరిజ్ఞానం ఉన్నా తప్పులు జరుగుతుంటాయి. అంటే కాన్సెప్ట్‌కు ప్రాధాన్యం ఇచ్చి గణన (న్యూమరికల్ కాల్‌క్యులేషన్) తప్పు చేస్తుంటారు. మారిన పద్ధతి ప్రకారం గణనక్కూడా ప్రాధాన్యం అవసరం.
- న్యూమరికల్ ఆన్సర్ టైపు ప్రశ్నలు గత ఏడాది ప్రవేశపెట్టారు. కచ్చితత్వానికి ప్రాధాన్యం ఇచ్చే ప్రశ్నలు ఇవి. మార్కులు కూడా ఎక్కువ. ఆన్సర్‌ను షేడ్ చేయాల్సివుంటుంది. సబ్జెక్టు క్లిష్టతకు తోడు మార్క్ చేసేటప్పుడు కూడా జాగ్రత్తగా ఉండాల్సిందే. ఎందుకంటే... వస్తే 6 మార్కులు, లేకుంటే సున్నా మార్కులు.
- కాంప్రహెన్షన్ ప్రశ్నల గురించి ఆందోళన చెందనవసరం లేదు. గణితశాస్త్రంలో ఈ ప్రశ్నలు మామూలు ప్రశ్నల మాదిరిగానే ఉంటాయి.
- కలన గణితం (Calculus) , నిరూపక జ్యామితి (Co-ordinate Geometry) లకు ఎక్కువ ప్రాధాన్యం ఉంటుంది. మిగతా పాఠ్యాంశాల్లో వీటిని ఉపయోగించవలసివుంటుంది. కాబట్టి ఈ రెండు యూనిట్లను బాగా చదవాలి. 60 శాతం మార్కులు వీటి నుంచే ఉంటాయి.



- శ్రేఢులు, వర్గ సమీకరణాలు, సమాసాలు, సంకీర్ణ సంఖ్యలు, సంభావ్యత కూడా ముఖ్యమైనవే.
- అన్ని ప్రశ్నలూ సాధించాలనే తొందరలో ఒత్తిడికి లోనై తప్పులు చేయకుండా జాగ్రత్త వహించాలి. పేపర్ రాశాక ఒకసారి చెక్ చేసుకోవటం మంచిది.

- **డి. కృష్ణమూర్తి**, కృష్ణమూర్తి ఐఐటీ అకాడమీ